క్లుప్తంగా

గిరిరాజ్ కళాశాల అభివృద్ధికి నిధులివ్వాలి



నిజామాబాద్అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.200కోట్ల నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్ డిమాండ్ చేశారు. నగరంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిరాజ్ కళాశాలను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడమే కాకుండా మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. నాయకులు రాజు, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

'కొత్తపల్లి' ఏజెన్సీపై చర్యలు తీసుకోవద్దు



నిజామాబాద్అర్బన్: కోటగిరి మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవద్దని మధ్యాహ్న భోజన ఏజెన్సీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య కోరారు. ఈమేరకు మంగళవారం వారు నగరంలో డీఈవో దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కొత్తపల్లి ఏజెన్సీ నిర్వాహకురాలిపై స్థానిక హెచ్ఎం కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఏజెన్సీ మీద కక్ష కట్టిన హెచ్ఎం, పిల్లలు భోజనం చేసిన తర్వాత నలుగురు పిల్లల ప్లేట్లలో కారంపొడి వేసిందన్నారు. ఫొటోలు తీసి, వైరల్ చేశారన్నారు.

బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇవ్వాలి



ఇందల్వాయి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీడీకార్మికులందరికీ రూ.4వేల జీవనభృతిని అందించాలని ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు వనమల కృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ నాయకులు, బీడీ కార్మికులతో కలిసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. బీడీ పరిశ్రమలోని కార్మికులందరి సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. నాయకులు వెంకన్న, కిషన్, సాయాగౌడ్, మురళి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చిన పోలీసులు



సిరికొండ: మండలంలోని సర్పల్లితండా వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను మంగళవారం మండల పోలీసులు పూడ్చివేశారు. మండల కేంద్రం నుంచి జిల్లాకేంద్రానికి వెళ్లాలంటే ఈరోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. కానీ రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడేవారు. దీంతో స్థానిక పోలీసులు స్పందించి గుంతల్లో మొరం వేసి, పూడ్చివేసి, చదును చేశారు. ఎస్‌హెచ్‌వో బాల్‌సింగ్, సిబ్బంది హరీష్, కైలాస్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి



సిరికొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పిట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు రమేష్, దామోదర్, బాబన్న, లింబన్న, రమేష్, బాల్‌రెడ్డి, ఎర్రన్న, రాములు, కిషోర్ పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



మోపాల్: మండలంలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో రాములు నాయక్ సూచించారు. మండలంలోని న్యాల్‌కల్ పాఠశాలలో కొనసాగుతున్న పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని సిబ్బందికి సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనంకార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కార్యదర్శి మల్లేష్, మాజీ సర్పంచ్ గంగాప్రసాద్ ఉన్నారు.

జయశంకర్‌కు ఘన నివాళి



నగరంలో నివాళులు అర్పిస్తున్న మేయర్ నీతూకిరణ్, బీఆర్ఎస్ నేతలు.. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్.. కమిషనర్ మకరంద్.. డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో జయశంకర్ విగ్రహాలు, చిత్రపటాలకు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. నగరంలోని జయశంకర్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ నీతూకిరణ్, మున్సిపల్ కమిషనర్ మకరందు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి వేర్వేరుగా పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షను ప్రపంచానికి తెలియజేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో..



టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో ..



గిరిరాజ్ కళాశాలలో..



తెయూలో..



నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ..



నగరంలోని జిల్లా కోర్టులో..



ఇందల్వాయి మండల కేంద్రంలో..



సిర్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో..



సిరికొండ మండల కేంద్రంలో..



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..

పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలి

ఎడపల్లి(బోధన్): నిజామాబాద్ నగరానికి తాగు నీటిని సరఫరా చేసే పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీకి మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అధికారులను ఆదేశించారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ సమీపంలో చెరువు కట్ట కింద ఉన్న పైప్‌లైన్ గత కొన్ని రోజులుగా లీకవుతుంది. కానీ ఈ విషయాన్ని సిబ్బంది, అధికారులు కనిపెట్టక పోవడంతో లక్షలాది లీటర్ల తాగునీరు వృథాగా పోయింది. నగరానికి గత ఇరవై రోజులుగా తాగు నీరు తక్కువగా వస్తుండడంతో కారణ మేమిటని సిబ్బంది పైప్‌లైన్‌లను తనిఖీ చేయగా లీకేజీని కనిపెట్టారు. ఈ విషయం కమిషనర్‌కు తెలియడంతోర్ మంగళవారం పైప్‌లైన్ లీకేజీని పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ.. పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి, లీకేజీ నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అశోక్ సాగర్ వద్ద పైప్‌లైన్ లీకేజీని పరిశీలిస్తున్న కమిషనర్ మకరందు

'సుప్రీం'తీర్పును పునఃపరిశీలించాలి



సుభాష్‌నగర్: ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పునఃపరిశీలించాలని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మాల మహానాడు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మాలలకు రాజ్యాంగబద్ధమైన న్యాయం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్, నల్ల బాల్‌రాజ్, చంద్రశేఖర్, సుశీల్‌కుమార్, దయాసాగర్, రాంచందర్ గైక్వాడ్, దౌలత్ చక్రి, రాజు, నవీన్, యాదగిరి పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సల్లూరి శ్రీనివాస్ కోరారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్య కార్మికుల సేవలను పొగుడుతున్నా, వారిని ఆదుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నాయకులు రాములు, మహేశ్వరి, మంజుల, సరిత, శైలజ, బాలమణి, రాణి, శోభ, సాయిలు పాల్గొన్నారు.



'మండల కమిటీలు' చెల్లవు

నిజామాబాద్‌నాగారం: పదవీకాలం ముగిసిన ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వేసిన మండల కమిటీలు చెల్లవని ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు ఆర్వపల్లి పురుషోత్తం పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల పెద్దలపై ఏమాత్రం గౌరవమున్న వెంటనే మోటూరి మురళి తన పదవికి రాజీనామా చేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొండ వీరశేఖర్‌గుప్తా, సంపత్ కుమార్, రవి, కాలభైరవ శ్రీనివాస్, వినోద్ కుమార్, సంతోష్, రమేష్, రామ్మోహన్, నరేందర్, భాస్కర్, రవి, గంగాధర్, రత్నం పాల్గొన్నారు

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

తెయూ(డిచ్‌పల్లి): మేనేజ్‌మెంట్ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించగలుగుతారని తెయూ ఎంబీఏ విభాగాధిపతి, ఈవెంట్ మెంటార్ ప్రొఫెసర్ సీహెచ్ ఆంజనేయులు అన్నారు. తెయూ ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా మంగళవారం 'ప్రేమలు' మూవీ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవెంట్ మేనేజర్లుగా హరినాథ్‌రెడ్డి, భాగ్యశ్రీ, అభిలాష్ వ్యవహరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఖైసర్, కే.అపర్ణ, వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచారం..

- నేడు, రేపు నిజామాబాద్ నగరంలో నీటి సరఫరాకు అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగర శివారులోని అలీసాగర్ మెయిన్ పైప్‌లైన్ లీకేజీ కావడంతో రెండు రోజులు నగరంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ప్రకటనలో తెలిపారు.

బుధవారం.. నగరంలోని లతీఫ్‌కాలనీ, డైరీఫామ్, లాల్బాగ్, హతాయిగల్లీ, ఆనంద్‌నగర్, న్యాల్‌కల్‌రోడ్, నాగారం, వడ్డెరకాలనీ, గంగాస్థాన్, పంచాయతీరాజ్‌కాలనీ, ఆటోనగర్, మాలపల్లి, దయానంద్ నగర్, ధర్మపురిహిల్స్, మిర్చికాంపౌండ్, శాంతినగర్, నిజాంకాలనీ, 300క్వాటర్స్, వెంగళరావునగర్, స్లాటర్‌హౌజ్ ప్రాంతం, మహాలక్ష్మీనగర్, వినాయక్ నగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదన్నారు.

గురువారం.. సుభాష్‌నగర్, నాందేవాడ అర్బన హాస్పిటల్, గౌతమ్‌నగర్, గోల్‌హనుమాన్, కోటగల్లీ, ఖిల్లాగుట్ట, బడాబజార్, కంఠేశ్వర్‌గడ్డ, తిలక్‌గార్డెన్, ఎల్లమ్మగుట్ట, పోలీస్‌లైన్, ప్రగతినగర్, ఆటోనగర్, మిర్చికాంపౌండ్, మాలపల్లి, వినాయక్‌నగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదన్నారు. ఆయా ప్రాంతాల్లో నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామన్నారు.

సంక్షిప్తం

సీజనల్ వ్యాధులపై అవగాహన

నిజామాబాద్అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఆరోగ్య విద్యా బోధకుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలందరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులను నివారించవచ్చన్నారు. ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి, దీపక్, శ్రీకాంత్ ,గోపాల్, మురళి ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

మోపాల్: మండల పశువైద్యాధికారిగా బాబురావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ప్రమోద్‌కుమార్ ఎడపల్లికి బదిలీ కాగా.. సిరికొండ నుంచి బాబురావు మోపాల్‌కు బదిలీపై వచ్చారు.

రావుట్లలో గోపాల కాల్వలు



సిరికొండ: మండలంలోని రావుట్ల గ్రామంలో మంగళవారం గోపాల కాల్వలను ఘనంగా నిర్వహించారు. శ్రీవారి ఆలయంలో సోమవారం ప్రారంభించిన సప్తభజనను ముగించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవమూర్తులకు పల్లకీసేవ నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీడీసీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసత్రం ఏర్పాటు చేశారు.

గద్దర్‌కు ఘన నివాళి

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో మంగళవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఆర్‌బీఎల్ బ్యాంకు వార్షికోత్సవం

నిజామాబాద్అర్బన్: నగరంలోని ఆర్‌బీఎల్ బ్యాంక్ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. రిటైర్డ్ గిరిరాజ్ కళాశాల అధ్యాపకుడు దయానంద్, బ్యాంకు మేనేజర్ సాయిప్రసాద్, ప్రకాష్ గౌడ్ నారాయణ, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా అహిల్యాబాయి జయంతి

నిజామాబాద్అర్బన్: నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో మంగళవారం సామాజిక సమరసత వేదిక ఇందూరు ఆధ్వర్యంలో రాణి అహిల్యాబాయి జయంతి ఘనంగా నిర్వహించారు. వేదిక జిల్లా అధ్యక్షుడు దేవిదాస్ మాట్లాడుతూ.. అహిల్యాబాయి సేవలను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సుజన్, విజయ్, గంగ నర్సయ్య, వేణుగోపాల్, దత్తు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఇందల్వాయి: మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భార్గవ, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా విజయరామ్, మహిళ అధ్యక్షురాలిగా శ్యామల, కార్యదర్శిగా స్రవంతి ఎన్నికయ్యారు.

భారత్ జాగృతి ఆవిర్భావ వేడుకలు

సిరికొండ: మండల కేంద్రంలో మంగళవారం భారత్ జాగృతి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాగృతి సభ్యులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం



నిజామాబాద్‌నాగారం: శిశువుకు తల్లిపాలతో ఆరోగ్యం లభిస్తుందని జిల్లా సంక్షేమశాఖాధికారి రసూల్‌బీ అన్నారు. గంగస్థాన్ ఫేజ్ -2 వివేకానంద ధ్యాన మందిరంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ నీతూకిరణ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, మహిళా కమిషన్ సభ్యులు సూదం లక్ష్మీ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాతుడూ.. శిశువు పుట్టిన గంటలోపల తల్లిపాలు పట్టడం, ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. ఆరునెలల వరకు కేవలం శిశువుకు తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజనా, దీపక్ రాథోడ్, ధర్మా నాయక్, నందిని తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



కాలూరులోని ప్రధాన రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు

రోడ్డంతా గుంతలమయం

నగరంలోని ఒకటో డివిజన్ పరిధిలోగల కాలూరులో ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్రవాహనదారులు గుంతలను గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రహదారికి మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

'కల్యాణలక్ష్మి'తో తులం బంగారం ఇవ్వాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- లబ్ధిదారులకు చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ నీతూకిరణ్

సుభాష్‌నగర్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి పథకం కింద ఆర్థికసాయంతోపాటు తులం బంగారం ఇవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో గల అంబేడ్కర్‌భవన్‌లో మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా ప్రభుత్వం ఆర్థికసాయం కింద రూ.1,01,116 అందించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం కోసం పేదలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. కల్యాణలక్ష్మికి దరఖాస్తు చేసుకున్న రెండు నెలల కాల వ్యవధిలో చెక్కులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్లు న్యాలం రాజు, ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, సాయివర్ధన్, ఇతర కార్పొరేటర్లు, నాయకులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు నిత్యం కొనసాగించాలి





మైలారంలో మొక్కలు నాటుతున్న అధికారులు.. న్యాల్‌కల్‌లో ఈత మొక్కలు నాటుతున్న అధికారులు

ధర్పల్లి: గ్రామాలలో పారిశుధ్య పనులు నిత్యం కొనసాగించాలని మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో శ్రీనివాస్ గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండోరోజు మండలంలోని రామడుగు, కేశారం, మైలారం, చల్లగర్గ, దుబ్బాక, రేకులపల్లి, ఎస్‌బి తండా, దమన్నపేట్ గ్రామాల్లో చేపడుతున్న పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. స్థానిక పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీడీవో బాలకృష్ణ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో మంగళవారం రెండోరోజు స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం కొనసాగింది. తహసీల్దార్ రామేశ్వర్, ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీవో కిరణ్‌కుమార్, తదితరులు గ్రామాల్లో పర్యటిస్తూ, పనులను పరిశీలించారు.కార్యక్రమంలో భాగంగా న్యాల్‌కల్ మాసాని చెరువు కట్టపై తహసీల్దార్ రామేశ్వర్, సిబ్బంది ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

లయన్స్ సహారా ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: నగర శివారులోని మల్లారం అటవీప్రాంతంలో మంగళవారం లయన్స్ సహారా ఆధ్వర్యంలో పండ్ల విత్తనాలను నాటారు. క్లబ్ ప్రతినిధులు నరసింహారావు, ధనుంజయరెడ్డి, ఉదయ సూర్యభగవాన్, రమేష్ ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,300	వెండి (కిలో)	84,500
22 క్యారెట్స్	66,692		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	25	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	35	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	35	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	45	70
వంకాయ	50	70	బీట్‌రూట్	35	60
పాలకూర	70	90	కరివేపాకు	50	70
మెంతికూర	70	90	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	50	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బడ్డీ (తెలుగు) - 1.35, 7.30 అరోన్ (హిందీ)- 4.30, 10.20
స్క్రీన్-2	కల్కి 2898 2డీ (తెలుగు) - 10.25, 1.30, 10.30 రాయన్ (తెలుగు) - 4.50, 7.40
స్క్రీన్-3	రాయన్ (తెలుగు) - 1.20, 10.45 కల్కి-2898 ఏడీ - 4.10, 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00, 4.45, 10.30, - కల్కి 2898 ఏడీ (3డీ తెలుగు) - 1.00, శివంభజే (తెలుగు) - 7.45
స్క్రీన్-2	శివంభజే (తెలుగు)- 10.50, 4.35, 10.20, బడ్డీ (తెలుగు)- 1.35, 7.20
స్క్రీన్-3	అరోన్ (హిందీ) - 10.20, 7.00, 10.10, విరాజి (తెలుగు) - 1.30, అలనాటి చంద్రుడు (తెలుగు) - 3.50
స్క్రీన్ -4	లారీ (తెలుగు)-10.05, రాయన్ (తెలుగు) - 1.50, తిరగబడరసామీ (తెలుగు) - 5.00, ఉషాపరిణయం (తెలుగు) - 7.35, యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) - 10.40
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	తిరగబడిరసామీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)